విలేకరులు కావలెను

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే **చట్టం మీ చుట్టం** దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 • సంచిక : 24 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi గురువారం 5 ఫిబ్రవరి 2026 • పేజీలు : 8 • వెల 2/-


## ఎపిలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయండి

### సిఎం చంద్రబాబును కోరిన కూతురు వెన్నెల

అమరావతి,ఫిబ్రవరి 4 **చట్టం న్యూస్** : ప్రముఖ విప్లవ గాయకుడు, కవి గద్దర్ కుమార్తె వెన్నెల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఈ సందర్భంగా ఆమె సీఎంకు వినతిపత్రం సమర్పిస్తూ, ఏపీలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే ఆంధ్రా యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ కల్చరల్ విభాగానికి గద్దర్ పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెన్నెల, తెలుగు సాంస్కృతిక రంగానికి, ప్రజా ఉద్యమాలకు గద్దర్ చేసిన విశేష సేవలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె విజ్ఞప్తులపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, గద్దర్ సేవలను గౌరవించేలా సానుకూల నిర్ణయం వెలువడుతుందన్న నమ్మకం తమకు ఉందని చెప్పారు.

## హిందూ ద్రోహి పార్టీ వైసీపీ

- హిందుత్వం ఒక ధర్మం
- వైసిపి హయాంలో అనేక దుర్ఘటనలు
- విమర్శలతో కూడిన వీడియో విడుదల చేసిన నాగబాబు

**అమరావతి,ఫిబ్రవరి 4 చట్టం న్యూస్** : హిందూ ద్రోహి వైసీపీ అంటూ జనసేన సీనియర్ నేత, ఎమ్మెల్సీ నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీపై ఫైర్ అవుతూ.. బుధవారం నాడు నాగబాబు ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో.. 'ఆది శంకరుల అద్వైతం. నేను పరమాత్మను నమ్ముతాను. హిందుత్వం అనేది ఒక ధర్మం. ఇది జియోగ్రాఫికల్ ఐడెంటిటీ. ఈ పుణ్య భూమిలో పుట్టిన ప్రతిఒక్కరూ హిందువే. నా ధర్మాన్ని గౌరవిస్తూ.. ఇతరులను కించపరచకుండా బతుకుతాను. అలానే అర్చకుల జీతభత్యాల గురించి నేను శాసనమండలిలో మాట్లాడాను' అని నాగబాబు తెలిపారు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దారుణ ఘటనలను నాగబాబు ప్రస్తావించారు. '2020 సెప్టెంబర్ 6న అంతర్వేది రథం దగ్ధమైన రోజు. ఆనాటి వైసీపీ ప్రభుత్వం ఉద్యమాలకు తలొగ్గి కేసును సీబీఐకి అప్పగిస్తామని చెప్పింది. 2023లో ఆర్టీఐ కింద దరఖాస్తు చేస్తే.. అంతర్వేది కేసును అసలు తాము విచారణ చేయలేదని సీబీఐ వివరించింది. అంటే వైసీపీ నేతలు చేసిన ప్రకటనను అమలు చేయకుండా మోసం చేశారని తేలిపోయింది. మసి పూసి మారేడు కాయ చేయడంలో నిపుణులైన వైసీపీ నేతలు దీనిపై ఎందుకు మాట్లాడరు. అవతలి వారి వ్యక్తిగత జీవితాలపై వారికి ఉన్న ఆసక్తి.. హిందూ ఆలయాలపై ఎందుకు ఉంటుంది. రామతీర్థం రాముడు మనకు దైవం.. డిసెంబర్ 2020లో రాముడు తల నరికినా వైసీపీ ప్రభుత్వంలో చర్యలు లేవు. నామ్ కే వాస్తేగా కేసులు పెట్టి.. చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో దోషులను శిక్షించలేదు. మీరు, మీ మంత్రులకు ఇతర వ్యక్తుల సినిమాలపై రివ్యూలు ఇచ్చే శ్రద్ధ రాముడిపై ఎందుకు ఉంటుంది' అని ఆయన అన్నారు. అయోధ్యలో రామమందిరం కల సాకారం అయితే.. చంద్రబాబు, పవన్ వెళ్లి పాలు పంచుకున్నారు. నేడు హిందువులపై ఎక్కడ లేని ప్రేమ వలక పోస్తున్న ఆ నాయకుడు అయోధ్యపై ఒక్క పోస్టు అయినా పెట్టారా?. వెళ్లలేక పోయినా కనీసం స్పందిస్తూ.. ప్రకటన అయినా విడుదల చేశారా?. పేదల నుంచి కోటీశ్వరుల వరకు అందరూ తిరుమల వెంకన్నను దర్శనం చేసుకోవాలని చూస్తారు. అటువంటి కొండపై వసతుల ఛార్జీలు ఇష్టం వచ్చినట్లు పెంచేశారు. ఇది సామాన్యులకు భగవంతుడిని దూరం చేయడం కాదా?. మాఫియా కోసం పేద ప్రజలను వెంకన్న స్వామికి అందకుండా చేస్తారా?. కూరగాయలు బేరమాడినట్లు సేవల పెంపులో వైసీపీ నేత సుబ్బారెడ్డి బేరం ఆడిన విధానం అందరూ చూశారు. తిరుమలపై



నువ్వు చేసిన దోపిడీ అంతా ఇంతా కాదు.. టీటీడీ కామన్ గుడ్ ఫండ్ ఇచ్చే కంట్రిబ్యూషన్ రూ.2.50 కోట్లు ఉండేది.. రూ.50 కోట్లకు ఒకేసారి పెంచేశావు' అని నాగబాబు విమర్శించారు.

తిరుపతిలోనే కాదు.. ఎక్కడ

మిగతా 2వ పేజీలో..

## బిజెపి అభ్యర్థులకు బూస్ట్

### ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్



హైదరాబాద్,ఫిబ్రవరి4 **చట్టం న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్నికలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్ రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పవన్ కల్యాణ్ గారిని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా,

మిగతా 2వ పేజీలో..

## చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

### తాజా రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చ

### వైకాపా కుట్ర రాజకీయాలను తిప్పికొట్టడంపై దృష్టి



అమరావతి,ఫిబ్రవరి4 **చట్టం న్యూస్** : ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భేటీ ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు వారిద్దరూ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న

మిగతా 2వ పేజీలో..

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఫిబ్రవరి 4 చట్టం న్యూస్** : తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ

మిగతా 2వ పేజీలో..

## ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

### నరవణె పుస్తకంపై భయపడుతున్న ప్రభుత్వం

### కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4 చట్టం న్యూస్** : పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోడీ మాట్లాడడనున్నారు. ఇకపోతే భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే తమ

మిగతా 2వ పేజీలో..

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

### కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4 **చట్టం న్యూస్** : మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారంనాడు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాజ్యాంగంలోని 356వ అధికరణలోని క్లాజ్ (2) ద్వారా తనకు సంక్రమించిన అధికారాలతో 2025 ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేస్తున్నట్టు రాష్ట్రపతి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి 4వ తేదీ నుంచి తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేశారు. దీంతో తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో 62 ఏళ్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మణిపూర్ రాజకీయాల్లో బీజేపీ కీలక నేతగా ఖేమ్‌చంద్ పేరు తెచ్చుకున్నారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంఫాల్ వెస్ట్‌లోని సింజమీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2017 మార్చి నుంచి 2022 మార్చి వరకూ మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధించడంతో బీరేన్ సింగ్ ప్రభుత్వంలో రెండోసారి క్యాబినెట్ మంత్రిగా సింగ్ నియమితులయ్యారు. మున్సిపల్ పాలనా వ్యవహారాలు, హౌసింగ్ డెవలప్‌మెంట్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యా శాఖలను నిర్వహించారు. 2025 ఫిబ్రవరిలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించేంత వరకూ ఆ పదవులను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు.



## రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

- అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులే నిదర్శనం
- ఏడాదిన్నర కాలంగా ప్రజలను మభ్యపెడుతున్న బాబు
- తిరుమల నెయ్యిలో జంతువు కొవ్వు అంటూ దుష్ప్రచారం
- దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాలు
- కులమతాలను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల ఏర్పాటు అభ్యంతరకరం
- అంబటి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సిఎం జగన్



**గుంటూరు,ఫిబ్రవరి 4 చట్టం న్యూస్** : సీఎం చంద్రబాబు ఏడాదిన్నరగా కావాలనే ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం చేపట్టారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. తిరుమల లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రకరకాలుగా ప్రచారం చేశారని, చివరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా

మిగతా 2వ పేజీలో..

## క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి
- అవగాహన కోసం షారట్ ఫలిమ్స్ తీస్తా
- క్యాన్సర్ దినోత్సవంలో చిరంజీవి



**హైదరాబాద్,ఫిబ్రవరి4 చట్టం న్యూస్** : క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలని అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. శరీరంలో వచ్చే మార్పులు గమనించాలని.. నిర్లక్ష్యం చేయకూడదని చిరంజీవి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

మిగతా 2వ పేజీలో..

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

- సన్నబియ్యం తీసుకున్న వారంతా ఓటేయాలి
- మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా
- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- తెలంగాణ తల్లి మన సోనియమ్మ
- మిర్యాలగూడ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 4 చట్టం న్యూస్** : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో



మిగతా 2వ పేజీలో..

# చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

**మొదటి పేజి తరువాయి..**

తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు, పవన్ మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను వైకాపా రెచ్చగొడుతోందని.. ఆ కుట్రలను ఎదుర్కొనేందుకు, ఆ పార్టీ ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి వచ్చారు. దీనికోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కిందిస్థాయిలో తెదేపా, జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైకాపా చేస్తున్న కుట్రలకు చెక్ పెట్టేలా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా చంద్రబాబు, పవన్ ప్రాథమికంగా చర్చించినట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నాక ఇద్దరి మధ్య సమావేశం మొదలైంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సున్నితమైన అంశాలపై విపక్షం రెచ్చగొట్టే ప్రయత్నాలు, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికలు, నియామక పదవులు, కూటమి పక్షాల సమన్వయం, వైసీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టడంపై చర్చించనున్నట్లు సమాచారం.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నట్లు తెలుస్తోంది. తిరుమలకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్న నేపథ్యంలో.. వారి మనోభావాలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే గతంలో సీఎం మాట్లాడటం, విచారణకు ఆదేశించడం, అలాగే ఈ అంశంపై సుప్రీం కోర్టుకు పలువురు వెళ్లగా సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటై ఈ వ్యవహారంపై విచారించడం జరిగింది. నెయ్యి కల్తీ జరగడం వాస్తవమని తేలడంతో.. ఇందులో ఎవరు సూత్రధారులు అనేదానిపై కేబినెట్‌లో చర్చించడంతో పాటూ కల్తీకి ఆస్కారం ఇచ్చిన వారంతా బాధ్యులే అని సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

# హిందూ ద్రోహి పార్టీ వైసీపీ

**మొదటి పేజి తరువాయి..**

కొండ కనిపించినా గుండు కొట్టేయడమే మీకు అలవాటు. డిక్లరేషన్ ను గౌరవించడం మన సంప్రదాయం. అయినా బాధ్యత గురించి వైసీపీ నేతలకు చెప్పడం చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్లే. పవన్ కల్యాణ్ తన సతీమణి, పిల్లలను తీసుకెళ్లినప్పుడు, అలానే మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం డిక్లరేషన్ ఇచ్చారు. అబ్దుల్ కలాం కంటే నువ్వు గొప్పోడివా.. నీ మంత్రి వచ్చి తిరుమల నీ అమ్మ మొగుడు కట్టాడా అంటాడా..?. అలా తలపొగరుతో మాట్లాడినందుకే 151 మధ్యలో 5 తీసేసి 11 సీట్లే ఇచ్చారు. అయినా నువ్వేమైనా మారావా.. డిక్లరేషన్ అడిగారని తిరుమల పర్యటన మానుకున్న చరిత్ర నీది. సెక్యులర్, రిలీజియస్ ప్లేస్‌లకు తేడా తెలియని వ్యక్తివి నువ్వు. తిరుమల కల్తీ ఉదంతంలో అబద్దాలు చెబుతున్నారు' అంటూ వైసీపీపై నాగబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిజెపి అభ్యర్థులకు బూస్ట్

**మొదటి పేజి తరువాయి..**

అర్థవంతమైన చర్చలు జరిపాము. పవన్ కల్యాణ్ గారు భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి అంగీకరించారు' అని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 13న ఫలితాలను వెల్లడించనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం ఈ ఎన్నికల పక్రియ కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ, జనసేన స్నేహపూర్వక పోటీ అంటూ ఈ మేరకు జనసేన పార్టీ ట్వీట్ చేసింది.

# ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

**మొదటి పేజి తరువాయి..**

పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయ కుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తార న్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. వారికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే ఆ పుస్తకం ప్రచురణకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇంకా ప్రచురణ కాని నరవణె రాసిన పుస్తకాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రధాని మోదీ లోక్‌సభకు వస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ మోదీ వస్తే.. తానే స్వయంగా ఆయన వద్దకువెళ్లి ఈ పుస్తకాన్ని అందజేస్తానన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

**మొదటి పేజి తరువాయి..**

సందర్భంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలని చిరంజీవి అన్నారు. భవిష్యత్తులో క్యాన్సర్‌పై అవగాహన కోసం తాను షార్ట్‌ఫిల్మ్‌లు తీయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. అది తన బాధ్యత అని అన్నారు. అందరూ జాగ్రత్తగా ఉంటూ ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. దాన్ని నివారించగలిగాం. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మన అలవాట్లు, వాతావరణం, వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి.

## గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం

### 7 వ వార్డు బిజెపి అభ్యర్థి సీత మానస మణికంఠ

**భూదాన్ పోచంపల్లి ; ఫిబ్రవరి 4 (చట్టం ప్రతినిధి) :** మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో 7 వ వార్డు బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి సీత మానస మణికంఠ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ప్రతి 7 వ వార్డులో ప్రతి సమస్యను తన సమస్యగా తీసుకొని అభివృద్ధి లక్ష్యంగా చేస్తానని ప్రజలకు అండగా ఉంటానని ఎన్నికల ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో యేన్నం శివకుమార్ , ఏలే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .



# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

**మొదటి పేజి తరువాయి..**

అసత్య ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా రాజకీయాలు చేశారని ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజని మీద దాడులు చేశారని.. వారు చేసిన తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం ఎప్పుడూ ఉండదని, వచ్చే మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు.వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ? 'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్తాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్ళపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు. ఆవు, పంది, చేప కొవ్వు అంటూ ఉద్దేశ్య పూర్వకాలంగా దేవుడి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారికి దేవుడంటే భయం భక్తి లేవు. దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేశారు. కేంద్ర



ల్యాబ్లు ఎలాంటి జంతువుల కొవ్వు లేదని రిపోర్ట్ ఇచ్చాయి. సీబీఐ అదే విషయాన్ని సుప్రీం కోర్టుకి రిపోర్ట్ ఇచ్చింది. తప్పు చేసి ఉంటే వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి పేర్లు సీబీఐ ఎందుకు చేర్చలేదు. సీబీఐ వాళ్లకు క్లీన్ చిట్ ఇచ్చింది. అసలు సీబీఐ విచారణ కావాలని సుప్రీమ్ కోర్టును కోరిందే వైవీ సుబ్బారెడ్డి. చంద్రబాబు, లోకేష్, పవన్లు చెంపలేసుకుని క్షమాపణ కోరాలి. క్షమాపణ చెప్పకుండా మళ్లీ అదే దుర్మార్గపు అపార్థాలను ప్రచారం చేస్తున్నారు' అని ౸÷ర్ అయ్యారు.'సిగ్గు లేకుండా ప్లెక్సీలు వేయిస్తున్నారు. కుల మతాలను రెచ్చగొట్టే ప్లెక్సీలు పెట్టడం రాజ్యాంగ విరుద్దం కాదా. ఇలానే మేము సూపర్ సిక్స్ అమలు చెయ్యలేదని ప్లెక్సీలు వేస్తే ఒప్పుకుంటారా. ప్లెక్సీలు పెట్టి ప్రజల్లో బావోగ్వేదాలు రెచ్చగొట్టేలా చెయ్యడం తప్పు కాదా?. ఇలాంటి దుర్మార్గాలను ప్రశ్నిస్తే మా వాళ్ళపై దాడులు చేయిస్తారా?. సీఎం చంద్రబాబుకి మంచి బుద్ది ప్రసాదించాలని దేవుణ్ణి కోరి గుడి నుండి వస్తుంటే దాడులు చేసారు. అంబటి రాంబాబుని పోలీసుల సమక్షంలో కర్రలు పట్టుకుని కారుపై దాడికి పాల్పడ్డారు. కారులో ఉన్న రాంబాబుని దారుణమైన భూతులు తిడుతూ దాడి చేసారు. ఒక్కడే ఉండటం వల్ల అంబటి ఆగ్రహానికి గురయ్యారు. అలాంటి సమయంలో నోట్లో నుండి రెండు తిట్లు వచ్చాయి. ప్రాణం మీదకి వచ్చినప్పుడు వచ్చిన తిట్లే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా తిట్టలేదు. సంస్కారం ఉన్న వ్యక్తి కనుక ఆ మాటలు రావడంపై బాధపడి.. వివరణ ఇచ్చాడు. తిట్లు వచ్చినందుకు చింతిస్తూ వెనక్కి తీసుకున్నాడు. అలాంటి సంస్కారం ఉన్న అంబటిని చేతనైతే పొగడాలి.. కానీ దుర్మార్గంగా హత్య చెయ్యడానికి ప్రయత్నించారు. ఏకంగా 8 గంటల పాటు హత్యకు ప్రయత్నించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలో దాడి చేశారు. ఇంట్లో మహిళలను ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఫర్నీచర్ పగలగొట్టారు. కార్లు ధ్వంసం చేసి.. ఆఫీస్ కి నిప్పు పెట్టారు. పోలీసులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే ఇలాంటి దాడులు జరిగేవా?. డీజీపీ ఆఫీస్ కూతవేటు దూరంలో ఉంది.. పక్కనే బెటాలియన్ ఉంది.. కంట్రోల్ చెయ్యలేరా?. అధికారులకు ఫోన్లు చేసినా ఒక్కరు ఎత్తలేదు.. పక్కా ఎ÷-లాన్ ప్రకారం హత్యాయత్నం చేసారు' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

**మొదటి పేజి తరువాయి..**

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్దిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం డిమాండ్ ఉందని, రాబోయే బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజలపై కోపంతో ÷ూఒఃఅ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ÷ూఒఃఅ ప్రమాదంలో 8 మంది మృతి చెందితే మామ?అల్లుళ్లు సంబరాలు చేసుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. గంజి గతి లేని నాయకులు బెంజ్ కార్లు కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మిగితా నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి, కానీ ఓటు మాత్రం కాంగ్రెస్‌కే వేయాలని పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని సీఎం ఆరోపిస్తూ.. జాతిపిత ఎవరన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ, 'కాంగ్రెస్ గెలిస్తే పేదవారు గెలుస్తారు' అని సీఎం అన్నారు.

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

**మొదటి పేజి తరువాయి..**

జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చెయ్యాలి



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఫిబ్రవరి 4 చట్టం న్యూస్ :** ఆగిరిపల్లి ఫిబ్రవరి 4: మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్ వీడి ప్రసాద్ లు పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం కుశలవ ఇంటర్నేషనల్ పరిశ్రమలో గేటు మీటింగ్ నిర్వహించారు. గేట్ మీటింగ్కు యూనియన్ కార్యదర్శి కెవికె ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐచీఎఱ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను హరిస్తున్నారన్నారు. సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును అనేక కార్మిక చట్టాలను కార్మిక వర్గానికి దూరం చేస్తూ, కార్పొరేట్లకు, ప్రైవేట్ యాజమాన్యాలకు లబ్ది చేకూర్చే విధానాలను చేపట్టిందని వారు విమర్శించారు. 78 సంవత్సరాల స్వాతంత్ర భారత్ లో ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను మరియు పరిశ్రమలను కార్పొరేట్లకు ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా మోడీ ప్రభుత్వం అప్పగిస్తుందని వారు తెలిపారు. అందులో భాగంగానే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 12వ తేదీ ఆగిరిపల్లి మండలంలో జరిగే సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్.చంటి, రామకృష్ణ,పేతురు, అయ్యప్ప, రాఘవ, నరేష్, గంగాధర్, నాగబాబు, అశోక్, సామేలు లు పాల్గొన్నారు.

# మగ్దూం మొహియుద్దీన్ 118వ జయంతి వేడుకలు



**అందోల్ మండల్ ప్రతినిధి ఫిబ్రవరి 4 (చట్టం)న్యూస్ :** అసోసియేషన్ -ఆందోల్ నియోజకవర్గం జోగిపేట ప్రధాన కార్యాలయంలో ఆ యూనియన్ పాత్రికేయుల ఆధ్వర్యంలో.. ఘనంగా ఉర్దూ కవి..కమ్యూనిస్ట్ యోధుడు.. అందోల్ ముద్దు బిడ్డ మగ్దూం మొహియుద్దీన్ 118వ జయంతి వేడుకలు.. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జోగిపేట పట్టణ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చోటు ఖాన్, పోసానిపేట సర్పంచ్ గోపాల్ లు , పాత్రికేయులతో జన్మదిన వేడుకలు జరిపారు.




# 13 వ వార్డు ప్రజలు ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపుతాం

- ప్రజలే మా బలం ఓటర్లే మా బలగం.
- బీ ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి పథకాలు.
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.
- కన్నెబోయిన సుజా శ్రీనివాస్.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల 13వ వార్డు లో ఆసక్తికరంగా ఎన్నికలు మారనున్నాయి.ఈ నేపథ్యంలో 13వ వార్డు నుంచి చదువుకున్న వ్యక్తులు కన్నబోయిన సుజా శ్రీనివాస్ టిఆర్ఎస్ ఇచ్చినటువంటి బీఫామ్ తీసుకున్న అభ్యర్థులుగా ప్రజల ముందుకు వచ్చి ప్రజాసేవయే తన జీవిత లక్ష్యమని రాజకీయాలను వ్యక్తిగతంగా లాభాల కోసం కాకుండా సమాజ మార్పు కోసం ఎంచుకున్నామనీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. యువత రాజకీయాలకి రావాలని దృఢ సంకల్పంతో ప్రజాసేవ పట్ల ఉన్న అపారమైన తపనతో తాను ఎన్నికల బరిలో ఉన్నట్లుగా వారు తెలిపారు.చదువు, అవగాహన, సేవ భావం కలిసిన రాజకీయాల ద్వారానే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలమని వారు అభిప్రాయపడ్డారు ముఖ్యంగా యువత రాజకీయాల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా ప్రజల సమస్యలపై పోరాడే నాయకత్వాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు తన కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని తగిన విధంగా పనిచేస్తానని ప్రజల రుణం తీర్చుకునే విధంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటానని హామీ ఇచ్చారు తాగునీరు,డ్రైనేజీ,రోడ్లు, పారిశుద్ధం, వీధి దీపాలు పేదల సమస్యలును తన సమస్యగా భావించి పరిష్కారం మార్గం వైపు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలనలో బీ ఆర్ ఎస్ చేసిన అభివృద్ధి కనిపిస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అని ఇప్పటికైనా ప్రజలు బీ ఆర్ ఎస్ వైపు మొగ్గుచూపి అధిక మెజార్టీతో ఆశీర్వదించి గెలిపిస్తారని ప్రజలపై విశ్వాసం ఉన్నదని వారు అన్నారు.

# ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి పట్టం కట్టండి





### ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రచారంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 04 :** మేనిఫెస్టో ప్రకారం మాట తప్పకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వ ఖజానా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి కి పట్టం కట్టిన రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను.. గెలిపించవలసిందిగా మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం నిమిత్తం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి, గుర్రాలపాడు తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం బుధవారం నాడు మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియతమ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి . కోరిక మేరకు పాలేరు నియోజకవర్గం లోని 12 గ్రామాలలో అభివృద్ధి కోసం ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందని, తొలిసారిగా జరుగుతున్నఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం తథ్యమని, ఆకాంక్షించారు. మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పథకం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుబంధు పథకం, రేషన్ కార్డుల పంపిణీ, లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రజలు అందరికీ రాజకీయా లకతీతంగా, వర్గాలకతీతంగా ప్రతి వ్యక్తికి చేరేటట్లుగా ప్రభుత్వం పని చేస్తున్నదని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేవలం తమ పార్టీ వారికే పని చేసిందని, దాదాపు పది సంవత్సరాలపాటు అరాచక అవినీతి, దోపిడీకి తెలంగాణ గురైందని, మళ్లీ అలాంటి పొరపాట్లు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిబుర్ర మహేష్,మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, బొల్లం వెంకన్న, దాసరి బుర్రయ్య ఏదులాపురం మున్సిపాలిటీ యాదవ సంఘం అధ్యక్షులు నెత్తి కొప్పుల గోపరాజు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మాదరబోయిన శ్రీనివాసరావు గజ్జి సూర్యనారాయణ, మెండే వెంకటేష్ బుర్ర రాధాకృష్ణ, బొల్లినేని నవీన్ మరియు తదితర యాదవులు బంధుమిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# తొర్రూర్ మున్సిపాలిటీ 14వ వార్డులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి జోరు





**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, ఫిబ్రవరి 4 (చట్టం న్యూస్) :** తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సోమ రజిని రాజశేఖర్ గారి గెలుపు కోసం పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు.ఇంటింటి ప్రచారం అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సోమ రజిని రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజల మధ్య నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకుడని తెలిపారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమిపాలైనప్పటికీ ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం తగ్గలేదని పేర్కొన్నారు. ఈసారి 14వ వార్డులో సోమ రజిని రాజశేఖర్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లను వారు కోరారు..
సోమ రజిని రాజశేఖర్ గారు 14వ వార్డు అభ్యర్థిగా గెలుపొందితే, వార్డులో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలను ఎమ్మెల్యేగా తాను పూర్తిగా అందిస్తానని యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,14వ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన విభాగం నాయకులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని పట్టణాభివృద్ధికి బాటలు వేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# శివిరామన్ యంగ్ జీనియస్ టాలెంట్ టెస్ట్ త్రివేణి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**ఖమ్మం బ్యూరో చట్టం న్యూస్ ఫిబ్రవరి 04 :** సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సి.వి రామన్ యంగ్ జీనియస్ టాలెంట్ టెస్ట్ నందు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన త్రివేణి పాఠశాల విద్యార్థులను హైదరాబాద్ రవీంద్ర భారతి జరిగిన కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. బహుమతి పొందిన వారిలో కే.రిషిత పదవ తరగతి జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది, బి పూజ శ్రీ 9వ తరగతిలో జిల్లాస్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది, అలాగే యు గౌతమ్ సిద్ధార్థ్ 6వ తరగతిలో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం జరిగింది..... ఈ ర్యాంకులు సాధించడం పట్ల త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మా విద్యార్థులు ఎటువంటి టాలెంట్ టెస్ట్ లో నైనా అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని, అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధిస్తారని, వారు ఈ ర్యాంకులు సాధించడం మాకు ,మా స్కూల్ కి చాలా గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.
విద్యార్థులు సాధించిన ర్యాంకులు పట్ల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి స్పందిస్తూ పిల్లలు ఇంకా ముందు ముందు జరగబోయే అనేక కాంపిటీషన్స్ లో ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని అన్ని రంగాలలో ముందుండాలని ఆకాంక్షించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సుచిర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ కిరణ్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గారు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, అలాగే సినీ ప్రముఖులు హీరో శ్రీకాంత్ మరియు శివాజీ రాజా ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థి విద్యార్థులను ఆశీర్వదించారు ముందు ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.....

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి గాడిపెల్లి నాగేశ్వరరావు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (చట్టం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సందడి నెలకొంది. మహబూబాబాద్ మున్సిపాలిటీలోని 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ గాడిపెల్లి నాగేశ్వరరావు తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వార్డులోని ప్రతి గల్లీని చుడుతూ, ప్రజల మద్దతు కోరుతూ ముందుకు సాగుతున్నారు.

ప్రచార విశేషాలు:

- గడపగడపకు కాంగ్రెస్: హస్తం గుర్తు (చేతి గుర్తు) పై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థిస్తున్నారు. వార్డు అభివృద్ధే తన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.
- ప్రజా స్పందన: ప్రచార వాహనంపై కాంగ్రెస్ అగ్రనేతల ఫోటోలతో కూడిన భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, మైకుల ద్వారా పార్టీ పథకాలను వివరిస్తున్నారు. ప్రజల నుండి ఆయనకు విశేష స్పందన లభిస్తోంది.
- ముగింపు వేదిక: తన అమూల్యమైన ఓటును వేయవలసిన పోలింగ్ కేంద్రం ఎంపీపీ ఎస్ బాలికల పాఠశాల, రామచంద్రాపురం అని గుర్తు చేస్తూ, ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు.
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని, డాక్టర్ ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో 14వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట ముఖ్య కార్యకర్తలు రేఖ నవీన్ గంద్రకోట కుమార్ రాపోలు ఎల్లయ్య వెంకటేష్ డోలి శివ తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పాల్గొంటున్నారు.

## అనంత పల్లి మాజీ ఎంపిటిసి వంగపల్లి రాజి రెడ్డి కుటుంబానికి పరామర్శ ;



**బోయిన్ పల్లి మండలం / ఫిబ్రవరి 4 ,(చట్టం న్యూస్) :** బోయిన్ పల్లి మండలం లోని అనంత పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వంగపల్లి రాజిరెడ్డి నాన్న వంగపల్లి కేశవరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబానికి బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చి రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపాలిటీ 14వ వార్డులో జోరు ప్రచారం.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు లక్ష్మీ బాలు నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ /కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు లక్ష్మీ బాలునాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థన చేస్తూ జోరు ప్రచారం కొనసాగింది బడి తండా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తండా పెద్దలు పాల్గొని ప్రచారం కొనసాగించారు. గాంధీ సెంటర్ నందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి. జిన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ డిసిసి అధ్యక్షులు ఉమా మురళి నాయక్ ఆశీస్సులతో కాంగ్రెస్ బీఫామ్ ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వోమ్ము చేయకుండా ప్రజాసేవలో ముందుకు వెళతామని ప్రజలే దేవుళ్ళుగా భావించి గౌరవప్రదమైన పద్ధతిలో నడుచుకుంటామని పేదవారికి సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి బండారు వెంకన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల సురేందర్ మార్కెట్ డైరెక్టర్ అయుబ్ ఖాన్ .యాదగిరి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోకల శ్రీనివాస్ సామల నరసయ్య విజేందర్ రెడ్డి బానోత్ చెక్రు కాంగ్రెస్ పార్టీ తండా నాయకులు సీనియర్ నాయకులు యువజన నాయకులు మహిళా నాయకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేశారు.



# గాడితప్పుతున్న పార్లమెంట్ సమావేశాలు !

పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టటం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్దతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది. కేవలం సభా కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది. గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్దతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుం టోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తి పోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటనకు సిద్దంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్÷–కే చెల్లింది. అమెరికా –భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్సోషల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్టుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పుకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూరియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షాలు ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విసయం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే– వద్దని అడ్డం పడ్డాది. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొంచకూడదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్–ఇండియా యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లు వేసి, దేశంలో దించిపోయినా– భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముందుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక– తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నాడు. కెనడా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికాలోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వూ అంతే దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్దతిని అవలంబించింది. మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పుకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాళ్ళ బేరానికి వచ్చాడని చెప్పుకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందని, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదరింపులకు లొగివుంటే ఎప్పుడో ఒప్పందం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనడం లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పుడే.. ఈ క్షణమే చర్చ జరగాలని అనుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. పార్లమెంటులో సమస్యలపై చర్చించకుండా, జారుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి.

## మరో బీహార్‌లా మారుతున్న ఎపి

### రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విజయవాడ,ఫిబ్రవరి4 : ఎపి మరో బీహార్ లా మారుతోంది.. రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది ' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం విజయవాడ ఎంబివికె లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యిందని అన్నారు. నిన్నటి రోజున తిరుపతి యూనివర్సిటీలో జరిగిన ఘటన అత్యంత దారుణమన్నారు. విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేసి కొట్టి హింసించారని? పోలీసులు చొరవ తీసుకొని ఉండకపోతే వారిని చంపేసి ఉండేవారని ఆరోపించారు. ఇలాంటి అరాచక పరిపాలన రాష్ట్రంలో ఇంతకుముందెన్నడూ లేదు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మరో బీహార్ లాగా మారిపోతుందన్నారు. రూల్ ఆఫ్ లా అనేది స్థాపించకపోతే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండవు అని అన్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. మోహన్ బాబు యూనివర్సిటీ ఓ సేవా సంస్థ కింద రిజిస్టరయ్యి ఉందని, కానీ కోట్ల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేయడమేంటి ? అని ప్రశ్నించారు. ' మీ చేతుల్లోనే ఉందా చట్టం.. మీదేనా రాజ్యం ' అని ధ్వజమెత్తారు. బౌన్సర్లను యూనివర్సిటీలోనికి ఎలా అనుమతిస్తారు ? అని నిలదీశారు. మోహన్ బాబు జీవితంలో విలన్ లాగ ప్రవర్తిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని, తగిన బుద్ధి చెబుతారని వి.శ్రీనివాసరావు హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

### ఆశీర్వదించండి అండగా ఉంటా

### ప్రభంజనంలో కొనసాగుతున్న 17వ డివిజన్ అభ్యర్థి వేముల కవిత చంద్రశేఖర్ ప్రచారం

**; ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 4,( చట్టం బ్యూరో) :** కరీంనగర్ నగరపాలక సంస్థ 17వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి వేముల కవితా చంద్రశేఖర్ ప్రచారం జన ప్రభంజనంలా కొనసాగుతుంది కొత్తపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున వేలాదిమంది మహిళలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి వేముల కవిత చంద్రశేఖర్ మాట్లాడుతూ 17వ డివిజన్ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించండి అండగా ఉండండి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామని తెలిపారు.తాను గెలిస్తే డివిజన్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మీలో ఒకటిగా ఉంటానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏసి గుర్తుకు ఓటు వేసి తమ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పెద్ద ఎత్తున వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.



# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- మీలో ఒకడిని అండగా ఉండండి
- కొనసాగుతున్న 17వ డివిజన్ అభ్యర్థి రుద్ర వనిత ప్రచారం



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 4,( చట్టం బ్యూరో) :** కరీంనగర్ నగరపాలక సంస్థ 17వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రుద్ర వనిత ప్రచారం కొనసాగుతుంది .కొత్తపల్లి పట్టణంలో మహిళలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బి. ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి రుద్ర వనిత,కొత్తపల్లి మాజీ చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ 17వ డివిజన్ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించండి అండగా ఉండండి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామని తెలిపారు.తాను గెలిస్తే డివిజన్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మీలో ఒకటిగా ఉంటానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి తమ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు మహిళలు పాల్గొన్నారు.**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, ఫిబ్రవరి 4 (చట్టం న్యూస్) :** తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సోమ రజిని రాజశేఖర్ గారి గెలుపు కోసం పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు.ఇంటింటి ప్రచారం అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సోమ రజిని రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజల మధ్య నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకుడని తెలిపారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమిపాలైనప్పటికీ ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం తగ్గలేదని పేర్కొన్నారు. ఈసారి 14వ వార్డులో సోమ రజిని రాజశేఖర్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లను వారు కోరారు..
సోమ రజిని రాజశేఖర్ గారు 14వ వార్డు అభ్యర్థిగా గెలుపొందితే, వార్డులో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలను ఎమ్మెల్యేగా తాను పూర్తిగా అందిస్తానని యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,14వ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన విభాగం నాయకులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని పట్టణాభివృద్ధికి బాటలు వేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# నేరస్థులను నడిపించుకుంటూ స్టేషన్‌కు

### హత్యకేసులో నిందితులకు వినూతన్న శిక్ష

బాపట్ల,ఫిబ్రవరి 4 : యువతలో నేర ప్రవృత్తి బాగా పెరుగుతోంది. దీనిని కట్టడి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు వివిధ మార్గాలను ఎంచుకుంటున్నారు. నేరానికి పాల్పడిన నిందితులను కిలోమీటర్ల మేర పట్టపగలు నడి రోడ్డుపై నడిపించి.. పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళ్తున్నారు. ఈ తరహా ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల చీరాలలో యువకుడి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యకు పాల్పడిన నిందితులకు పోలీసులు ఈ తరహా పద్ధతినే అమలు చేశారు. నేరాలకు పాల్పడే వారికి ఈ తరహా చర్యలు తప్పవంటూ నేర ప్రవృత్తి ఉన్నవారికి చెప్పకనే చెప్పారు పోలీసులు.
జనవరి 27న చీరాల ఫ్లై ఓవర్ వద్ద కొండే త్రినాథ్ (19) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. అతడిని బీరు బాటిల్స్‌తో దారుణంగా పొడిచి.. బండరాయితో తలపై మోది హత్య చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా చీరాల ప్రాంతాల్లోని పలు సీసీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. తమదైన శైలిలో వారిని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. ఓ యవతితో ప్రేమ వ్యవహారంలో త్రినాథ్‌ను షేక్ గౌస్ హత్య చేశాడు. అతడికి దేవ హర్ష, శీలం భగవంతుడు సహాయం చేసినట్లు అంగీకరించారు. దీంతో వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితులకు కోర్టు 14 రోజులపాటు రిమాండ్ విధించింది. బాపట్ల జిల్లా కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన కొండె వెంకటేశ్వర్లు, రాజేశ్వరి దంపతులకు రెండో కుమారుడు త్రినాథ్ (19). అతడు తన అన్నతో కలిసి చీరాలలోని నానామ్మ ఇంటి వద్ద ఉంటూ.. రోజు వారీ విద్యుత్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. త్రినాథ్, ఓ యువతి ప్రేమించుకుంటున్నారు. ఆ యువతిని త్రినాథ్ స్నేహితుడు షేక్ గౌస్ సైతం ప్రేమిస్తున్నాడు. దాంతో త్రినాథ్‌పై షేక్ గౌస్ కక్ష పెంచుకున్నాడు. దాంతో స్నేహితుల సహాయంతో త్రినాథ్‌ను గౌస్ దారుణంగా హత్య చేశాడని పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది.

## సిద్ధరాచర్ల గ్రామం నందు క్యాన్సర్ దినోత్సవం



**నార్పల ఫిబ్రవరి 4, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం సిద్దిరాచర్ల గ్రామమునందు క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే రామాంజనేయులు పాల్గొని ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ అనునది ఒక వ్యాధి ఈ వ్యా ధి లక్షణాలు ఉన్నట్టుండి బరువు తగ్గడం ఎక్కువ అలసటగా ఉండడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొని వైద్యుని సంప్రదించి సరైన ఆహారం తీసుకోవాలి మరియు పొగాకు మధ్య సేవించడం మానేయడం వంటి జాగ్రత్తలను తీసుకొని ఈ క్యాన్సర్ మహమ్మారిని అడ్డుకోవడం అసాధ్యమేమీ కాదు.సరైన అవగాహనతో క్యాన్సర్ ను తరిమికొడుదాం, క్యాన్సర్ మరణాలను అరికడుదాం. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైద్య సిబ్బంది ఎమ్మెల్యే హెచ్ పి అమృతాంజలి ఏఎన్ఎం గౌతమి అంగన్వాడి కార్యకర్త సువర్ణ ఆశా వర్కర్ అంజలి గ్రామస్తులు ఓబులేసు భాస్కర్ రెడ్డి మునీంద్ర ఆదినారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరుతుంది

### ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఫిబ్రవరి 4 చట్టం న్యూస్ :** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాలం సునీత రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యుడు మోతీలాల్, బోడ దామోదర్ లతో పాటు కొంత మంది ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరవ వార్డు అభ్యర్థి కాలం సునీత రవీందర్ రెడ్డి గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా స్థానిక నాయకులు కృషి చేయాలన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే నాయకత్వానికి గుర్తించి అభ్యర్థులుగా కేటాయించామన్నారు. కాంగ్రెస్ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మాజీ సర్పంచ్ బానోత్ రాంలాల్, మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, నాయకులు అఫ్జల్, మెంచు అశోక్ కుమార్, గండి రమేష్, బోడ రమేష్, అక్బర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరణశాసనం రాసిన కొరియన్ గేమ్

### ఆన్‌లైన్ గేమ్‌కు బానిసలై ఆత్మహత్య

### యూపిలో ముగ్గురు అక్కాచెల్లెళ్ల బలవన్మరణం

లక్నో,ఫిబ్రవరి4 : ఉత్తర ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఆన్‌లైన్ కొరియన్ గేమ్ ముగ్గురు అక్కాచెల్లెళ్ల ప్రాణం తీసింది. ఆన్‌లైన్ గేమ్ ఆడవద్దని తల్లిదండ్రులు మందలించటంతో ముగ్గురు అక్కాచెల్లెళ్లు 9వ అంతస్తు నుంచి కిందకు దూకి ప్రాణాలు తీసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి 2.30 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఘజియాబాద్‌కు చెందిన 16 ఏళ్ల నిషిక, 14 ఏళ్ల ప్రాచి, 12 ఏళ్ల పఖి ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అన్ని పనులు కలిసే చేసేవారు. కోవిడ్ సమయంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు టాస్క్ బేస్డ్ కొరియన్ ఆన్‌లైన్ గేమ్ 'కొరియన్ లవర్'కు బానిసలుగా మారారు. గంటలు, గంటలు గేమ్ ఆడుతూ గడిపేవారు. అంతేకాదు.. తమ పేర్లు మార్చుకుని కొరియన్ పేర్లు పెట్టుకున్నారు. గేమ్ అడిక్షన్ కారణంగా స్కూలుకు కూడా సరిగా వెళ్లేవారు కాదు. పిల్లలు పూర్తిగా గేమ్‌కు బానిసలుగా మారటంతో తల్లిదండ్రులకు కోపం వచ్చింది. వారిని ఇకపై గేమ్ ఆడవద్దని మందలించారు. దీంతో ముగ్గురూ మనస్తాపానికి గురయ్యారు. గేమ్ ఆడకుండా బతకలేమని భావించారు. ఈ నేపథ్యంలోనే ముగ్గురూ కలిసి చనిపోవాలని నిశ్చయించుకున్నారు. మంగళవారం 8 పేజీల సూసైడ్ నోట్ రాశారు. రాత్రి 2.30 గంటల ప్రాంతంలో 9వ అంతస్తులో ఉన్న తమ ఎ÷–లాట్ కిటికీ నుంచి ఒకరి తర్వాత ఒకరు కిందకు దూకి ప్రాణాలు తీసుకున్నారు. బిల్డింగ్ దగ్గర పెద్ద శబ్దం రావటంతో స్థానికులు అక్కడికి వచ్చారు. నేలపై రక్తపు మడుగులో పడి ఉన్న వారిని చూసి షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముగ్గురిని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వారు చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మాస్ సూసైడ్స్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్కాచె÷–లలెళ్ల గదిలోకి వెళ్లి పరిశీలించగా అక్కడ సూసైడ్ నోట్ దొరికింది. ఆ సూసైడ్ నోట్‌లో వారు తమ బాధనంతా వివరంగా రాసుకొచ్చారు. తల్లిదండ్రులకు క్షమాపణ సైతం చెప్పారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఏం తేలిదంటే.. ప్రాచీ విపరీతంగా మొబైల్ ఫోన్ వాడేది. ఆమె కారణంగానే మిగిలిన ఇద్దరూ ఆన్‌లైన్ గేమ్ 'కొరియన్ లవర్'కు బానిసలుగా మారారు. చివరకు గేమ్ అడిక్షన్ కారణంగానే ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు.

## వేగవంతంగా జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే

### అధికారులకు నెల్లూరు కలెక్టర్ దిశానిర్దేశం

నెల్లూరు,ఫిబ్రవరి 4 : జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. బుధవారం ఎంపిడివోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు.నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు సమగ్ర కుటుంబ సర్వేను ప్రతిరోజూ నిర్వహించాలని, ఈ అంశంపై ఎంపిడివోలు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వాలిడేషన్ సమయంలో మళ్లీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కుటుంబ సభ్యుల వివరాల మ్యాపింగ్‌ను క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిస్థాయిలో, పొరపాట్లు లేకుండా చేయాలని ఆదేశించారు.
అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ–క్రాప్ నమోదును సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. వన్ విలేజ్ ? ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం చేపడుతున్న అన్ని కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా, ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి04, చట్టం న్యూస్ ,** మరిపెడ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యావర్గాన్ని ఆ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మరిపెడ పట్టణ శివారు మాకుల ఆలయ ప్రాంగణంలో జరిగిన విశ్వ బ్రాహ్మణ సంఘం సమావేశంలో సంఘం అధ్యక్షుడు గా కేసోజు నరేష్ చారి, ఉపాధ్యక్షుడిగా అనుముల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పర్వతం చంద్రశేఖర్, కోశాధికారిగా కేసోజు వేణు, కార్యదర్శిగా దాసరోజు బాలకృష్ణ చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు సంఘ పటిష్టతకు కృషి చేస్తుందని సంఘ గౌరవ అధ్యక్షులు కాపర్తి రవి, ఎదులాపురం వెంకటేశ్వర్లు, కేసోజు రాజశేఖర్ లు తెలిపారు. కార్యక్రమంలో అనుముల పుల్లాచారి, కేసోజు ఉపేంద్రా చారి, కేసోజు వెంకన్న,అనుముల లక్ష్మయ్య, కేసోజు సురేష్,రవీంద్ర చారి, నాగేంద్ర చారి,సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**5వ వార్డులో జోరుగా ఇంటింట ప్రచారం**

**బిఆర్ఎస్ అభ్యర్థి బోడ భాస్కర్**



**మహబూబాబాద్ ఊమరిపెడ ,ఫిబ్రవరి 4, చట్టం న్యూస్, :** మరిపెడ మున్సిపాలిటీలో జోరు అందుకున్న ప్రచారాలు మరిపెడ మున్సిపాలిటీ 5వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి బోడ భాస్కర్ ఇంటింటా ప్రచారం నిర్వహించి అమూల్యమైన ఓటు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను వివరిస్తూ బాకీ కార్డు ఇచ్చారు. మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, పానుగోతు వెంకన్న, లతీఫ్, వస్త్రం, రామోజీ, డీజే చరణ్, మంచా, సాయి కృష్ణ, గండి సాయి, దేవ్లాల్, కళ్యాణ్, రామ్ కోటి తదితరులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8వ వార్డులో జోరుగా ఇంటింట ప్రచారం

**వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**




**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ,ఫిబ్రవరి 4, చట్టం న్యూస్, :** మరిపెడ మున్సిపాలిటీలో జోరు అందుకున్న ప్రచారాలు మరిపెడ మున్సిపాలిటీ 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించి అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు ప్రతి ఇంటి సమస్య పరిష్కరించడమే దిశగా ముందుంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో అల్వాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి బిక్షపతి, వెంకన్న, మహేష్, పొన్నం వినయ్, బానోతు సురేష్ , గుగులోత్ శంకర్ , బానోత్ కాశ్య ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేత



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 4 ,( చట్టం బ్యూరో ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ని కలిసి సౌదీ అరేబియా జైల్లో అక్రమ కేసుకు గురై కటకటా లెక్కిస్తున్న కముటం వెంకటేష్ ను తక్షణం విడిపించి వారి కుటుంబానికి అన్యాయం జరిగిన నకిలీ ఏజెంట్ తునికి శేఖర్ పై చర్య మరియు అతనికి సహకరిస్తున్న పెద్ద మనుషులందరిపై చట్టపర చర్యలు గైకొనుటకు శ్రీయుత తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య ఇచ్చిన లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి సంక్షేమ సంఘం అధ్యక్షులు తడగొండ సత్యరాజ్ వర్మ కరీంనగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు తడగొండ నర్సింగ్ బాబు. బూరుగుపల్లి బీజేపీ నాయకులు పెంచాల మహేష్. సూదుల సాయి. రామంచ సురేష్. కంతం కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి ప్రజా దర్బార్. నందు తెలంగాణ రాష్ట్ర డిజిపి కార్యాలయం నందు ఫిర్యాదులు చేయడం జరిగిందని తెలిపారు.

# మంచి ఉన్నంత కాలమే మర్యాద.. లేదంటే యుద్ధమే!





- **శక్తి ఇచ్చారు.. అభివృద్ధి చేసి చూపిస్తా!**
- **ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం : మంత్రి పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 04 :** ఏదులాపురం : "రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.

**రావణ కాష్టాన్ని పారద్రోలారు..**

రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు.

**పార్టీ రంగులు చూడబోం.. పేదరికమే ప్రామాణికం**

సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు.

**పెద్ద కొడుకుగా బాధ్యత నాది..**

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక మేటి (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలు చెప్పే వారిని కాకుండా, పని చేసే వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పండి

ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు), నూకల రామ్మోహన్ రెడ్డి (28వ వార్డు), వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# 9వ వార్డులో విస్తృతంగా ప్రచారం చేస్తున్న తుపాకుల మీనా సునీల్ కుమార్

- **కాంగ్రెస్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బలపరిచిన అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్**
- **కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుపాకుల మినా సునీల్ కుమార్**
- **ఆదరించి గెలిపించండి సమస్యలు పరిష్కరించుకోండి**
- **ప్రజల సమస్యల కొరకైలి పోరాడుతామంటున్న తుపాకుల మీనా సునీల్ కుమార్**
- **ప్రజల ఆశీస్సులే మాకు అండ దండ ఆదరించి గెలిపించండి అండగా ఉంటా**





**అందోల్ మండల్ ప్రతినిధి ఫిబ్రవరి 4 (చట్టం)న్యూస్ :** ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులకు విస్తృతంగా ప్రచారం చేసుకుంటూ ప్రతి సమస్య తెలుసుకోవటం ప్రతి విషయాన్ని సారు దృష్టిలో పెట్టి సమస్యలన్నీ తీర్చడానికి మీ ముందుకు వస్తున్న మన ఇంటి ఆడపడుచు తుపాకుల మీనా సునీల్ కుమార్ అన్నం పెట్టి రైతన్న కుటుంబంలో జన్మించిన అభ్యర్థికి ఈ వార్డుకు సంబంధించిన సమస్యలన్నీ తెలుసుకుంటూ మన మంత్రివర్యులు దామోదర్ సార్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇస్తూ ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ 9వ నుంచి భారీ మెజార్టీని ఇచ్చిగెలిపించి మనం సార్ కి బహుమతిగా ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నాను మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకే ఓటు వేసి గెలిపించగలరని ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో తుపాకుల సునీల్ కుమార్,శేఖర్, సాయి కిరణ్, కన్నా అనిల్ రాజ్,బాలరాజు,వినోద, శారద, దుర్గమ్మ , కైరునిస,నజియా బేగంసాయి,మహేష్ రాజు, కైసర్,అప్సర్, రామచంద్ర,సుధాకర్ వాడుకు సంబంధించిన వార్డుకు సంబంధించిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ క్యాంపస్‌లో డిఫెన్స్ సైన్స్ కాన్క్లేవ్

**రక్షణ శాస్త్రవేత్తల మహాసభకు వేదిక**




అగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ లో డిఫెన్స్ సైన్స్ కాన్క్లేవ్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డా. ఆర్. వెంకట్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు హైదరాబాద్‌కు చెందిన ~ుజ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

డీఆర్డీఓ మాజీ చైర్మన్, నీతిఆయోగ్ సభ్యులు డా. విజయ్ కుమార్ సరస్వత్ ముఖ్య అతిథిగా హాజరై, 2026 ఫిబ్రవరి 6న ఉదయం 9:30 గంటలకు కాన్క్లేవ్‌ను ప్రారంభించనున్నారని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపల్ డా. సి. నాగ భాస్కర్ మాట్లాడుతూ, మొదటి రోజు ఫిబ్రవరి 5న "యంగ్ సైంటిస్ట్ కాన్క్లేవ్" నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఐజీసీఏఆర్ మాజీ డైరెక్టర్ డా. బి. వెంకట్రామన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఓరల్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శిస్తారు.

~ుజ కార్యదర్శి శ్రీ సి.ఎల్. నరసింహ రావు మాట్లాడుతూ, డా. సూరి భగవంతం వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషమన్నారు. యువతలో రక్షణ రంగ పరిశోధనపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యమన్నారు.

కళాశాల సీఈఓ శ్రీ ఎం. సాయి తేజ్ ప్రకారం, యంగ్ సైంటిస్ట్ కాన్క్లేవ్‌లో ప్రధాన ఆకర్షణగా రాకెట్ లాంచింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారని ప్రిన్సిపాల్ నాగ భాస్కర్ తెలిపారు.

## మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు**

**నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 4 :** జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో నామినేషన్ సజావుగా జరిగిందని, రెబెల్ అభ్యర్థులు అందరికూడా విరమించుకొన్నారని, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరు సమిష్టిగా కృషి చేయాలని తద్వారా అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఇప్పటికీ ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక వార్డు కౌన్సిలర్ ఏకగ్రీవం ఐనదని, శ్రేణులు అందరు వారి పరిధిలోని ఇంటి ఇంటికి వెళ్లి మన ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించాలనికోరారు. జిల్లాలో చాలా వరకు టీడీపీ,సీపీఐ శ్రేణులతో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. మన ప్రజాపాలన అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి సల్పుతున్నారని పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అదేవిధంగా మహిళలను మహాలక్ష్ములను చేయాలని డ్వాక్రా గ్రూప్ ద్వారా వడ్డీ లేని రుణాలు,రైతులకు గత ప్రభుత్వం అటకెక్కించిన వ్యవసాయ పరికరాల రాయితీ మరల ప్రవేశ పెట్టారని,పేదలకు విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్,గురుకులాలలో నాణ్యమైన మెనూ, ఇతర సౌకర్యాల చార్జీలపెంపు, ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పరుస్తున్నారని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుబడుతున్న ప్రజా పాలన ప్రభుత్వానికి జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని శ్రేణులు అందరు ఐక్యంగా పని చేయాలని కోరారు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## స్వర్గం-నరకం



ప్రేమలను నిస్వార్థంగా పంచుకున్న అనురాగ కోవెల..
తలో చెయ్యి వేసి చిన్నాపెద్దా పనులను ఆటగా ఆడిన స్థలం..
మమతలతో అనుబంధాల అల్లికలో ఆస్తులను పట్టించుకోని..
ఆత్మీయత అభిమానం కలగలిసిన కమ్మనైన ఉమ్మడి కుటుంబం.. పెద్దల పట్ల గౌరవం మాటే మంత్రం..
పిల్లలకు ఒప్పు తప్పు తెలుపుతూ సొంతంగా నిర్ణయం తీసుకునే
శక్తి యుక్తులను అందించి
వేటాడే సింగంలా నైపుణ్యం పెంచిన జీవిత పాఠశాల..
తుపానులకు ఎదురొడ్డి
ఊడలు దిగిన మర్రిచెట్టు నిలయం..
కళ్యాణానికి కష్టానికి ఏకతాటిపై నిలిచిన కల్మషం ఎరుగని స్వర్గం.. కనపడని తెరలే లేని నిర్మలమైన సంతోషాల "మా పాత ఇల్లు..
మా కొత్త ఇల్లు" కనిపించేను బయటకు అందంగా..
లోపలేమో అడ్డుగోడలు
ఎవరి ప్రపంచం వారిదే..
సౌకర్యాల కల్పనతో చేతిలోనే సుఖాల లోగిలి..
ఉన్నదేమో నలుగురం ధనం వేటలో చెరోదారి పయనం.. కోరికలు తీర్చే కరెన్సీ నోట్లే తల్లిదండ్రులని భ్రమసే
పిల్లలు మార్కులు ర్యాంకులే కొలమానంగా చదువుల
బట్టీపట్టే శ్రామికులు..
శెలవురోజే కలిసేది బారెడు పొద్దెక్కినా లేపనిదే లేవరుగా..
పొడిపొడిగా మాటలు
పిజ్జాలు బర్గర్లు ఆర్డర్లు..
చరవాణిలో దింపిన తల
పైకెత్తని వినయం..
పార్టీలు పబ్బుల్లో సినిమాహాలు మాలుల్లో బిజీబిజీగా గడిపి అర్ధరాత్రి చేరిక..
మాటల తీగ తెగి మూగబోయిన వీణామాలిక..!

గోవర్ధన్ ఆముదాలపల్లి

చట్టం సాహితీ లోకం 95814 19999

## మానవతా విలువలు మంటగలిసె



మానవతా విలువలు నేడు
మంటగలిసి పోవుచున్నవి
సంపాదనే ధ్యేయంగా కొందరు
అవినీతికి పాల్పడుచుండిరి

మందు తాగుట ఈ రోజుల్లో
మామూలు ఐపోయిందిగా
మందు తాగనివారిని ఎంతో
పిసినారిగా భావిస్తున్నారు

సంపాదిస్తే మర్యాద ఇస్తారు
ఎలా సంపాదించారో చూడరు
అవినీతి తిమింగలాలే దర్జాగా
అందలమెక్కి కూర్చుంటారు

నీతీ నిజాయతీకి విలువ లేదు
మంచితనానికి స్థానం ఇవ్వరు
పైకి మంచివారుగా నటిస్తూనే
లోలోపల అవినీతి గావిస్తారు

మాలలు వేసి భక్తులమంటారు
మందిని వారే మంచుతుంటారు
మాలలు తీసిన మరుక్షణమే
మందు బాటిల్ ఓపన్ చేస్తారు

దేవుడి పేరును చెప్పుకొనుచు
దండిగా డబ్బులు వసూలు చేసి
స్వార్థం కోసం సగం డబ్బులను
గుటకాయ స్వాహా చేస్తుంటారు

అంతా స్వార్థపూరిత లోకమాయె
నీతి నిజాయతీలు కరువైపోయే
మంచి మానవత మంట గలిసెను
ఇది కరాళ కలికాలంగా తోచెను

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## అక్షరవాన కురుస్తుంటే...




వానచినుకులు చిటపటా పడుతుంటే,
భూమి లయపట్టి సుశబ్దాలు వినిపిస్తుంది,
కాలం క్షణాల్లో కరిగిపోతూ,
నిశ్శబ్దం శ్వాస తీసుకుంటుంది.

అక్షరజల్లులు టపటపా రాలుతుంటే,
మౌనపు గర్భంలో అర్థాలు మొలకెత్తి,
ఆలోచనలకు రూపం ఇచ్చి,
మనసుకు దారులు చూపిస్తుంది.

నల్లని మబ్బులు గర్జిస్తుంటే,
అంతరంగ మౌనం గొంతు విప్పి,
అనుభవాల భారం దించుకుని,
కాలంతో మాట కలుపుతుంది.

మిన్నున మెరుపులు మిళమిళా మెరుస్తుంటే,
చీకటి నుదుట సత్యం మెరుస్తుంది,
అజ్ఞానపు అంచులు చెదిరి,
అర్థజ్యోతి సర్వత్రా వ్యాపిస్తుంది.

చల్లని గాలి తాకిన వేళ,
జడమైన ఆలోచనలు కదిలి,
నిశ్చలత కరిగి ప్రవాహమై,
చైతన్యం దారి పడుతుంది.

మట్టివాసనలు వ్యాపిస్తుంటే,
వేరుల జ్ఞాపకాలు తడుముతాయి,
నేలతో ఉన్న బంధం గుర్తొచ్చి,
మనసు నేలవైపు వంగుతుంది.

వర్షపునీరు గలగలా పారుతుంటే,
పాత గాయాలు మానిపోతాయి,
వేదనల బరువు తేలిపోగా,
హృదయం తేలికపడుతుంది.

అక్షరఝరులు టకటకా ప్రవహిస్తుంటే,
స్పర్శలుగా మనసును తాకి,
గాయాలపై సాంత్వన చల్లుతూ,
భావాలకు ఊపిరి పోస్తాయి.

సకాలవర్షం సంబరమైతే,
సమాజం సేదతీరుతుంది,
అక్షరవాన కురిస్తే,
సాహిత్యం పునర్జన్మ పొందుతుంది.

వానలు కురవాలి వానదేవుడా,
పంటలు పండాలి కర్షకులారా,
అక్షరాలు వెలగాలి సరస్వతీమాతా,
మదులు మురిసిపోవాలి పాఠకులారా!

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం



చట్టం సాహితీ లోకం 95814 19999

## మానవ జీవనమే అశాశ్వతం



జగతిలో ఏ పదార్థమైనను కాదుగా శాశ్వతము,
జనుల హృదయాల్లో స్థానము కాదు అశాశ్వతము!

మనసు లోని ప్రేమ నిష్క్రమణము కాదు నిరంతరము,
మనుజుల మనస్తత్వము మారుచుండును తరం తరం!

విద్య నేర్చిన పాఠశాల, పుట్టిన ఊరు కావుగా శాశ్వతము,
విశాల ప్రపంచములో మానవునికి తెలిపెడి నిత్యసత్యము!

వాణీ పద దోయిని పట్టిన గల్గును శాశ్వత సంతసము,
వాణి సరిగా యుండిన మెచ్చెదరు సకల జనము!

మానవ సంబంధా లెప్పుడు కావుగా శాశ్వతము,
మాంగల్య బంధమే కాదుగా మహిళకు నిరంతరము!

శాశ్వతత్వము లేని నేటి రోజుల వివాహ వ్యవస్థ,
చాంచల్యముతో జీవితమును పాడు చేసుకొనెడి అవస్థ!

భగవంతుని నామము కలిగించును మనిషికి శాశ్వత పథము,
భగవద్గీత పారాయణము తొలగించును అశాశ్వత భావము!

ప్రతి ఒక్కరు గుర్తించవలసిన అద్భుత విషయము,
ప్రపంచములో ఏది శాశ్వతము కాదను సత్యము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

చట్టం సాహితీ లోకం 95814 19999

## అక్షరం

అందరికీ అవసరం
అక్షరం నేర్చుకోవాలి
అక్షరంతోనే మనం
అక్షరంతోనే విజ్ఞానం

అక్షరం నేర్చుకోవాలి
అంధకారం తొలగును
అక్షరంతో సాధికారం
అక్షరంతో వికాసము

అక్షరాలతోనే లోకం
అక్షరంతో పరిజ్ఞానం
అక్షరమే ఆయుధము
అక్షరంతో ఉపయోగం

అక్షరం పలుకు నోట
గౌరవం పొంద జనంలో
అక్షరంతో విద్యాభ్యాసం
అక్షరంతో జయించాలి

అక్షరమే మనకు ప్రాణం
మాతృ భాషతో అక్షరం
మమకారంతో అక్షరం
అక్షరంతో సంతోషం

అక్షరంతో విశ్వాసం
అక్షరంతో మనోభావం
అక్షరంతో సంభవం
అక్షరంతో ఆశయం

అక్షరదాతా వందనం

అక్షరంతో ఆదాయం
అక్షరంతో అభ్యాసం
అక్షరంతోనే సన్మార్గం

అక్షరం కూర్పు పదము
అక్షరం ఒక గురువు
అక్షరంతోనే శిక్షణ
అక్షరంతో అనుదినం

అక్షరంతో సాధనలు
అక్షరంతో సంభాషణ
అక్షరంతో ప్రయత్నము
అక్షరంతోనే అందలం

అక్షరంతో సర్వస్వము
అక్షరంతో సమాజము
అక్షరంతో విద్యార్థులు
అక్షరంతో ఎదగాలి

డి చాంద్ బాషా రచయిత



చట్టం సాహితీ లోకం 95814 19999

## చినుకే జీవితం- చితే మరణం



అమ్మ ఉమ్మి.. నీటిలో జననం
కడసారి.. పాడెపై పయనం..
అక్కర లేని అభ్యంగన స్నానం.

నీటిలో జననం
నీటి తోనే.. మరణం
మానవ జీవితం..
సర్వం..జలమయం.

చినుకు పడనిదే..నేల వికసించదు
జల ధార తడపనిదే..
పైరు..పరవశించి పెరగదు.
నీరే జీవనం.. జీవితం.

ఆకలి తీర్చేది..ఊపిరి నిలిపేది
జలం.. జలం లేనిదే..లోకం
అతలాకుతలం.. అగమ్యగోచరం
అనూహ్యం..అపాయకరం.

చినుకు..చిత్తడి నేలను తాకితే
విత్తులో చైతన్యం చలనం
చినుకు.. తుఫాను గా మారితే
ప్రమాదం.. ప్రళయం

నీరు ఎక్కువైతే..పంటకు నష్టం
తక్కువైనే జీవితాంతం కష్టం.
చినుకు..ప్రవాహం ఐతే..
చిత్తడి.. చిత్తడి..!

వాన చినుకు కరువైతే..
కరువే దరువు..
బతుకే బరువు..
వానలుకురవాలి..జీవితం పండాలి.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

చట్టం సాహితీ లోకం 95814 19999



## చరిత్ర సృష్టిస్తావా-చరిత్రలో కలసిపోతావా..!

నీవు చేసే పనులతో
నీ ఆలోచన సరళితో
నీ విధానాలతో
చరిత్ర సృష్టిస్తావో
చరిత్రలో కలసిపోతావో
మార్గదర్శి అవుతావో
కాల గర్భంలో అదృశ్యం అవుతావో
నీ ఇష్టం
అంతా నీ ఇష్టం.
బాధ్యత తెలుసుకోని
కష్టాలు తట్టుకోని
లక్ష్యాన్ని చేరుకోని
గొప్పగా సాగుతావో
అల్లరి చిల్లరగా
నిర్లక్ష్యంగా
నియంత్రణ ధోరణిలో
ముందుకు సాగుతావో
ఆలోచించుకో
ధైర్యం ప్రదర్శించు
వినయం పాటించు
ఓపికతో అన్నీ జయించు
నీ విజయమే ఓ చరిత్ర కావాలి
రేపటి భవితకు మార్గదర్శనం కావాలి.
అందరికీ ఆదర్శంగా నిలవాలి
ఓ అధ్యయనంగా చదవాలి.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## :పరమపద ప్రదాయినికి వందనాలు



తరలం::
జననమరణ భయమువదలి జననిభజన సలుపగా
మననమనెడు భజనయొకటి మనమునదినదినము ని
న్ననెద మనెద నభయమిడగ నడతనెడద దలుపుచున్
మనసు గుసుమమిడుదు మమతమనుపు గవుల నజుప్రియా

మందాక్రాంతం::
రీతిన్ నీతిన్ విడిచి గలిమిన్ తేపు మాపెవ్వడార్జిం
చా తుచ్ఛున్ జేరు గులగుణముల్ చారుచర్యల్ యశస్సుల్
మాతా శ్రీ విద్య నొసగుము సన్మానముల్ భూతులిమ్మా
చైతన్యశ్రీ శుభవిజయమే చిత్కళల్ శారదాంబా

క్రౌంచపదం::
ధారుణి శ్రీమద్వాణిని నాత్మన్ దలిచెడు గవులకు తరగని సొత్తై
గోరిన భావోద్రేక సుధాబ్ధిన్ గులుకుచు దలపుల గొలనులనించన్
దీరగు నీపద్యాళిని జెప్పన్ దిరిపెము నడిగితి దిరుపదముల్ స
త్కారము గల్గంజెప్పవె తల్లీ తనయుడ మదినిను దలుతును వాణీ

కందం::
కవితా స్వరముల గిరిఝరి
పవనమ్ముల దరులు విరులు పరిపరి బిలువన్
గవి కలమున సాహిత్యము
నవనికి సంగీత రూపకాంశగ వెలయున్

మలయజం::
ధరణిని విద్యక్నందరుగని పెన్నిధి దయగల తల్లివి దరిసెనమున్
గరుణ నొసంగినc గలిమికి భంగమె గవనపు పంటలు గలుగవొకో
సురుచిర వేణివి సురనుత వాణివి చులుకనజేయకు సుకవినిలన్
పరమ పదమ్మిడి పదములు జెప్పిన బరమపితన్ దలపరె సుగతిన్

స్రగ్విణి::
వేణికి సుమధుర వీణియ పలుకుల విందును గుడిచెడు విజ్ఞతకున్
రాణికి రసమయ రాచరికమునకు రమ్మని బిలిచెడు రా జిలుకన్
ప్రాణ ప్రదముగను బాలనసలిపెడు బ్రాహ్మికి సురుచిర పాదముకున్
వాణికి దరుగని వాగ్విభవమునకు వారిజ గనులకు వందనముల్

మానిని::
దేవికిc దోచిన దీవెనలిమ్మని దీనుడనై పరదేవతనే
గావరమణ్బగ గావుమటంచును గాసిలి వేడితి గావవటే
నీవ చరాచర నిష్ఠకుచిహ్నము నిన్నెద దాల్చుటె నీడసుమీ
రావె యశస్సనురాగము రాజిల రమ్యగుణార్ణవ బ్రహ్మసతీ

కవిరాజ విరాజిత వృత్తం::
వరమునబుట్టిన వారికిబూజలు వాగధిదేవత వాణిసుమీ
వరుణుడుసంద్రుడు వాసుకిముఖ్యులు వారికిబంటులు వాదనలో
సరియెవరుందురు సత్వ రసజ్ఞత సత్త్వము సత్యము సత్ఫలమున్
సిరినిడు దానవు చిత్రప్రభ లొప్పగ జెప్పుము దల్లి సుచేష్టితముల్

ప్రభువృత్తం::
బహువిధపదములు పరమేష్ఠికి వైభవమొప్పమదిన్ వచియింతువటా
విహితమహిత బహువిధ కార్యములన్ బ్రీతిగనివ్విధి జేయుటకున్
దహనపుజితిబడి దహియింపక సాధననిందలుపన్ తలపీయమనే
గహనపుగమనము గగనాంతర సద్గతి నీమతిగల్గిననే గనెదన్


మహా స్రగ్ధర::
వినవే వాగ్వైభవీదేవి తనయుడను రావే మహాదేవి నాచే
తన సౌభాగ్యంబు నీపాత్రత మహిమ సుతత్త్వంబు నర్చించువారల్
దనరన్ వ్రాయంగ తద్ర్వాత దళుకుబెళుకుల్ ద్రావి గర్వించినీ ప్రే
మను సంపాదించునా నీ మమతగలుగునా మానినీ మాన్యవాణీ

రచన:: శంకర్ జీ డబ్బీకార్
ఊరు:: ఇబ్రాహింపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

# చట్టం సాహితీ లోకం

95814 19999


## మాతృత్వాన్ని మరిచేవెందుకు?



అడజన్మ సార్ధకత మాతృత్వంలోనే కదా
పరమేశ్వరుని కృపతో ఉన్నతంగా ఎదిగావే
నేటి సమాజాన పురుషునితో సమానంగా
చక్కటి కంప్యూటర్ సంస్థలో పనిచేస్తు
పండంటి ఇద్దరు పిల్లలను ఉన్నతంగా చదువించాలని
ఇంటర్ చదివిస్తు సరస్వతి, లక్ష్మీలకు ప్రతీకగా నిలుస్తు
భర్త విదేశాల్లో ఉన్న ధైర్యంగా
ఆడది అబల కాదు సబల అన్నట్లు
పిల్లల బాధ్యతను నిర్వసిస్తు
వారికి అనురాగ ఆప్యాయతలను పంచుతు
సహనానికి, ఓర్పుకి నిదర్శనంగా
నిలబడే నీలో హృదయ దౌర్బల్యం ఎలా వచ్చింది
మాతృత్వపు మధురిమలను మరచి
పరువానికి వచ్చిన పిల్లలతో సహా
రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నావే
ఓ మాతృమూర్తి నీలో మాతృత్వపు మమకారం ఏమైంది
ఒక్క క్షణం ఆలోచించావా
సమస్యల పరిష్కారం ఆత్మహత్యకాదన్నది
ఈ జగతిన సమస్యలు లేనిదెవరికి?

( ఇంటర్ చదువుతున్న ఇద్దరు పిల్లలతో ఉన్నత కంప్యూటర్ ఇంజనీర్ హైదరాబాద్ లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన విని ఆర్ద్రతతో వ్రాసినది)..

కవిమిత్ర, సాహిత్యరత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖపట్నం.



## బోర్డర్-2 నుంచి ఘర్ కబ్ ఆవోగే సాంగ్ విడుదల




బాలీవుడ్ క్లాసిక్ వార్ డ్రామా 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'బోర్డర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘనవిజయాన్ని సాధించి సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో సినిమాలోని ఎమోషనల్ సాంగ్ 'ఘర్ కబ్ ఆవోగే పూర్తి స్థాయి వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. 1997 నాటి ఐకానిక్ పాటను పునర్నిర్మించిన ఈ వెర్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పాటను ఒరిజినల్ గాయకులు సోనూ నిగమ్, రూప్ కుమార్ రాథోడ్‌లతో కలిసి నేటి తరం గాయకులు అర్జిత్ సింగ్, విశాల్ మిశ్రా, దిల్జీత్ దోసాంజ్ అద్భుతంగా ఆలపించారు. అను మాలిక్ స్వరపరిచిన ఒరిజినల్ ట్యూన్‌కు సంగీత దర్శకుడు మిథూన్ సరికొత్త హంగులు అద్దారు. దాదాపు 10 నిమిషాల నిడివి గల ఈ వీడియో సాంగ్‌లో సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్ మరియు అహన్ శెట్టి సైనికుల భావోద్వేగాలను, వారి త్యాగాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. 1971 భారత్-పాక్ యుద్ధ నేపథ్యంలో అనురాగ్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 23, 2026న విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

# చట్టం చిత్రం

## బైకర్‌లో రాజశేఖర్ పవర్‌ఫుల్ రోల్







ఒకప్పుడు టాలీవుడ్‌లో యాక్షన్ హీరోగా, యాంగ్రీ స్టార్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజశేఖర్ కొంతకాలం విరామం తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఈసారి హీరోగా కాకుండా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించడంతో సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శర్వానంద్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'బైకర్' సినిమాలో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది.ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై మంచి అంచనాలు తీసుకురాగా, తాజాగా మేకర్స్ రాజశేఖర్ పాత్రకు సంబంధించిన 'బు÷-లలెట్ సునీల్' గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో రాజశేఖర్‌ను ఓ మాజీ పవర్‌ఫుల్ బైక్ రేసర్‌గా చూపిస్తూ స్టైలిష్ లుక్, గంభీరమైన ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. కొన్నేళ్ల తర్వాత ఆయనను ఇంత ఎనర్జిటిక్‌గా, మాస్ షేడ్ ఉన్న పాత్రలో చూడబోతున్నామనే సంకేతాలు ఈ వీడియో ఇచ్చింది. గ్లింప్స్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. రాజశేఖర్ స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. 'ఇది రాజశేఖర్‌కు గ్యారెంటీ కంబ్యాక్ మూవీ అవుతుంది' అంటూ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఆయన కనిపించడమే సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. శర్వానంద్‌తో పాటు రాజశేఖర్ లాంటి సీనియర్ నటుడు కీలక పాత్రలో కనిపించడం సినిమాకు అదనపు బలం అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. యూత్‌కు దగ్గరైన బైక్ రేసింగ్ కథతో పాటు అనుభవజ్ఞులైన నటుల ప్రెజెన్స్ ఉండటంతో 'బైకర్' మూవీపై అంచనాలు క్రమంగా పెరుగుతున్నాయి.

## చిరుమూవీలో సారా అర్జున్ ?



మన శంకర వరప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.





## అవతార్ లెవల్లో వారణాసి మూవీ

పదిహేనేళ్ల క్రితం ప్లాన్ చేస్తే ఇప్పుడు కుదరింది
ఈ సినిమాలో రాముడిగా మహేశ్ బాబు కనిపిస్తారు
అత్యద్భుత దృశ్యకావ్యంగా మూవీని విడుదల చేస్తున్నాం
అంతర్జాతీయ మీడియాతో రాజమౌళి, మహేశ్ బాబు




రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న 'వారణాసి' ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. ఎన్నో రోజుల నుంచి అప్‌డేట్స్ కోసం ఎదురుచూసిన అభిమానులకు చాలా విశేషాలు వచ్చేశాయి. చిత్రబృందం ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'వారణాసి' గురించి పంచుకుంది. దీంతో ఈ చిత్రం ఒక్కసారిగా సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది. రాముడిగా మహేశ్ బాబు కనిపించ నున్నట్లు అధికారికంగా వెల్లడిం చారు. ఇక రాజమౌళి ఈ సినిమా నిడివితో పాటు 'అవతార్'తో పోల్చడం గురించి మాట్లాడారు. నాకు ఉన్న కొన్ని కమిట్‌మెంట్‌ల కారణంగా మహేశ్‌బాబుతో సినిమా ఆలస్యం అయింది. లేదంటే 15 ఏళ్ల క్రితమే తీసేవాడిని. ఇప్పుడు వారణాసిని భారీ స్థాయిలో విడుదల చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్‌లలో సందడి చేయనుంది. నేను సినిమాలు ఆలస్యం చేస్తాననే చెడ్డపేరు ఉంది. ప్రొడక్షన్ పనులు లేట్ చేస్తానని వాయిదాలు వేస్తానని అంటారు. ఈ విషయంలో నెటిజన్లు కూడా చాలాసార్లు కామెంట్స్ చేశారు. 'వారణాసి' 3.20 గంటల నిడివితో విడుదలవుతుంది. ఇంత ఎక్కువ నిడివిలో మూడు నిమిషాలు ఆసక్తిగా లేకపోయినా వెంటనే ఆడియన్స్ ఫోన్ తీసుకుంటారు. మేం అందుకే చాలా జాగ్రత్తగా ఎక్కడా బోర్ కొట్టకుండా దీన్ని రూపొందిస్తున్నాం. ప్రేక్షకుడికి ప్రతి క్షణం ఆసక్తి కలిగేలా.. కొత్త అనుభవాన్ని ఇచ్చేలా దీన్ని తీర్చిదిద్దుతున్నాం అని రాజమౌళి తెలిపారు. హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టించిన ప్రపంచం 'అవతార్'తో రాజమౌళి 'వారణాసి'ని పోల్చడంపై ఆయన మాట్లాడారు. అలాంటి వ్యక్తితో పోల్చడాన్ని చాలా గౌరవంగా భావిస్తున్నా. కానీ, ఆయనతో నన్ను పోల్చొద్దు. ఆయన ఒక శిఖరం. ఆయన మాస్టర్. నేను ఇంకా విద్యార్థినే. 'వారణాసి'లో 25 నిమిషాలు పురాణాలపై చిత్రీకరించాం. ప్రేక్షకులు ఎప్పటికీ ఆ సన్నివేశాలను మర్చిపోలేరు. ప్రస్తుతం ఇంతవరకూ మాత్రమే చెప్పగలను అని దర్శకధీరుడు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక ఈ సినిమాలో మహేశ్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. దయచేసి నాకు ఈ సినిమాలో డ్యాన్స్ వేసే అవకాశం ఇవ్వండి. మంచి పాట ఉండేలా చూడండి' అని చెప్పాని ప్రియాంక అన్నారు. ఈ సినిమాలో వారి పాత్రల దగ్గర నుంచి కథ ఎలా మొదలైంది వరకూ మహేశ్ బాబు విశేషాలు తెలిపారు. 15 ఏళ్ల కిత్రమే రాజమౌళి దర్శకత్వంలో చేయాల్సిఉంది. ఇప్పటికి అది కుదిరింది. 'ఆర్ఆర్ఆర్' పూర్తయిన తర్వాత ఏడాది పాటు దీని స్క్రిప్ట్ గురించి ఆలోచించారు. నన్ను ఆఫీసుకు పిలిచి 'వారణాసి' స్క్రిప్ట్ గురించి చెప్పారు. కథ విని ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకూ రాజమౌళి చేసిన అన్ని చిత్రాల కంటే ఇది భిన్నంగా ఉంటుంది. ఇందులో ఎన్నో అంశాలు ఉన్నాయి. యాక్షన్, అడ్వెంచర్, పురాణాలు, టైమ్ ట్రావెల్.. ఇలా ఎన్నో ఉన్నాయి. రాజమౌళి అభిమానిగా ఈ సినిమా కోసం నేనూ ఆసక్తిగా ఉన్నాను. ఇందులో హీరోగా చేయడానికి మొదట్లో భయపడ్డాను. రాజమౌళి కథను వివరించిన విధానం నా భయాన్ని పోగొట్టిందని మహేశ్ బాబు అన్నారు. 'వారణాసి'లో లుక్స్ కోసం ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2024 నుంచి ఈ పనిలోనే ఉన్నాం. గతేడాది జర్మనీ కూడా వెళ్లాం. నేను ఇందులో రాముడి పాత్ర పోషించాను. రాముడు అంటేనే హుందాతనం.. ఆయనకు ప్రత్యేకమైన భంగిమ ఉంటుంది. నిలబడే విధానం దగ్గర నుంచి పాత్రలో నటించడం వరకూ ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2,3 నెలలు దానికోసమే కష్టపడ్డాం. రాజమౌళి నేను పరిగెత్తే విధానాన్ని కూడా మార్చారు. దానికోసం 6 నెలలు శిక్షణ తీసుకున్నాను. సినిమాలో రెండు షాట్ల కోసం ఇదంతా చేశాం. ఆయనకు సినిమాపై ఉన్న శ్రద్ధ ఎలాంటిదో చెప్పడానికి ఈ ఒక్క విషయం చాలు. ఈ సినిమా భారీస్థాయిలో విడుదలవుతుంది. 'వారణాసి' లో విలన్ పాత్ర కోసం మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను ఎంపిక చేయడం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో ఇదే అత్యంత విభిన్నమైన, అంచనా వేయలేని పాత్ర అని ఆయన తెలిపారు. ఈ కుంభ క్యారెక్టర్ పూర్తిగా గ్రే షేడ్స్‌తో సాగుతుందని చెప్పారు. ఎప్పుడు ఏం చేస్తాడో



ప్రేక్షకులు ఊహించలేని విధంగా ఈ పాత్రను డిజైన్ చేసినట్లు వెల్లడించారు. తన నిజజీవితానికి పూర్తిగా భిన్నమైన డార్క్ రోల్ కావడం వల్ల ఇది తనకు పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వీల్‌చైర్, 'డాక్టర్ ఆక్టోపస్' తరహాలో రోబోటిక్ చేతులు వంటి ఎలిమెంట్స్‌తో పృథ్వీరాజ్ లుక్ భయానకంగా ఉండనుందని సమాచారం. కేవలం కళ్లతోనే భయపెట్టే విధంగా ఈ పాత్రను డిజైన్ చేశారనే ప్రచారం జరుగుతోంది. భారతీయ సినిమాల్లో ఇప్పటివరకు చూడని సైకలాజికల్ విలన్‌గా 'కుంభ' నిలుస్తాడని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి 'వారణాసి'లో హీరో మహేష్ బాబు పోషిస్తున్న 'రుద్ర' పాత్రకు సమానంగా నిలిచే 'కుంభ' విలన్ పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశముంది.

# అజిత్ పవర్ మహనీయుడు.. ధీరజ్ శర్మ



**భద్రాద్రి బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 04 :** ఈ నెల 6వ తేదీన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలం, యర్రగుంట గ్రామంలోని మణికంఠ ఫంక్షన్ హాల్ నందు,ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి -- ఎన్వైసీ ఆధ్వర్యంలో, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు, అజిత్ దాదా పవర్ స్మృతిలో సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మీ అందరినీ నేను ప్రేమతో, గౌరవంతో ఆహ్వానిస్తున్నాను. ఈ సభకు ముఖ్య అతిథిగా న్యూఢిల్లీ నుంచి ఎన్ వై సీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ హాజరవుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సంతాప సభను విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ హాజరు ఈ కార్యక్రమానికి మరింత గౌరవాన్ని తీసుకువస్తుంది.

మద్దిశెట్టి సామేలు
ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి
ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంచార్జ్

# పువ్వాడ నగర్ గ్రామంలో సోమలింగేశ్వర స్వామి దేవస్థానంలో అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్





**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 04 :** రఘునాథపాలెం మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం శ్రీగిరి పర్వతం పై కో లువైన శ్రీ సోమలింగేశ్వర స్వామి వారిని తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ ఏర్పాటు చేసిన అర్చన అభిషేక కార్యక్రమం లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి , గ్రామ ఇంచార్జ్ అశ్రీఫ్ ,ఉప సర్పంచ్ అదురి రాణి, వార్డు సభ్యులు శ్రీదేవి, రజిత గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పిచ్చి మొక్కలను తొలగించిన సర్పంచ్. జాయ్ లూసీ



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 04 :** బుధవారం సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కొత్త ట్యాంక్ వద్ద పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పీ అనురాధ, మరియు 10 వార్డు నెంబర్ మూడు మహేందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# తుమ్మల యుగంధర్ తలసేమియా బాధితులకు అండ



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరీ 04 :** తుమ్మల యుగంధర్ అన్న జన్మదినం సందర్భంగా తలసేమియా బాధితులకు అండగా బుధవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేసిన వందలాది అభిమానులు




# ప్రపంచ వరల్డ్ కప్ 2027లో ఆడటం ఖాయం!



పద్మశ్రీ అవార్డుపై రోహిత్ శర్మ భావోద్వేగం ప్రపంచ క్రికెట్‌లో హిట్‌మ్యాన్‌గా పేరుగాంచిన భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పద్మశ్రీ అందుకున్నప్పుడు భావోద్వేగానికి గురయ్యాడు . ఆయన చేసిన ప్రకటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన దేశం కోసం ట్రోఫీలు గెలవడానికి తాను ప్రయత్నిస్తూనే ఉంటానని రోహిత్ శర్మ చెబుతున్నాడు. రోహిత్ టెస్ట్, టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు, కానీ వన్డేలు ఆడుతూనే ఉన్నాడు. 2027 వన్డే ప్రపంచ కప్ వచ్చే ఏడాది జరగనుంది. అందులో ఆడతానని చెప్పకనే చెప్పాడు. ప్రపంచకప్ గెలవడం రోహిత్ కల. పద్మశ్రీ అవార్డును పొందడం ఒక ప్రత్యేక క్షణంగా అభివర్ణించిన రోహిత్ శర్మ, తన క్రికెట్ కెరీర్‌లో తనకు మద్దతు ఇచ్చిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. దూరదర్శన్ స్పోర్ట్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎలో షేర్ చేసిన వీడియోలో, రోహిత్ శర్మ మాట్లాడుతూ, "పద్మశ్రీని అందుకోవడం నాకు , నా కుటుంబానికి చాలా ప్రత్యేకమైన క్షణం. ఈ గౌరవం కల్పించిన భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ముఖ్యమైన పాత్ర పోషించిన వారందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా దేశం కోసం మ్యాచ్‌లు ఆడుతూనే ఉంటాను, ట్రోఫీలు గెలవడానికి నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తాను. ధన్యవాదాలు. జై హింద్." అని ఆ వీడియోలో ఉంది. రోహిత్ శర్మ ఏప్రిల్ 30, 1987న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించాడు. రోహిత్ శర్మ భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, అతని పవర్‌ఫుల్ ఫోర్లు, సిక్సర్ల కారణంగా "హిట్‌మ్యాన్" అనే పేరును అభిమానులు పెట్టారు. రోహిత్ శర్మ జూన్ 23, 2007న ఐర్లాండ్‌తో జరిగిన వన్డే ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. అతను సెప్టెంబర్ 19, 2007న తన తొలి ౨20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. 2013లో టెస్ట్ అరంగేట్రం చేశాడు. గత 18 సంవత్సరాలుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న రోహిత్ శర్మ ౨20, టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. 2024 టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ విజయం సాధించిన తర్వాత జూన్ 29న రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ నుంచి రిటైర్ అయ్యాడు. తన 159 మ్యాచ్‌ల టీ20 కెరీర్‌లో 4,231 పరుగులు చేశాడు. ఐదు సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలతో 4,301 పరుగులు కూడా చేశాడు. మే 7, 2025న ఆయన టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. రోహిత్ శర్మ నాలుగు ఐసిసి ట్రోఫీలను గెలుచుకున్నాడు. వాటిలో రెండు కెప్టెన్‌గా వచ్చాయి. అతను 2007 టి 20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో భాగం. రోహిత్ 2013 ఛాంపియన్స్ ట్రోఫీని కూడా గెలుచుకున్నాడు. కెప్టెన్‌గా, అతను 2024 టి 20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నాడు. రోహిత్ శర్మ ఇప్పటికీ వన్డే క్రికెట్‌లో దూకుడుగా ఆడుతున్నాడు. తన 279 మ్యాచ్‌ల వన్డే కెరీర్‌లో, అతను 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలతో సహా 11,516 పరుగులు చేశాడు.

# అండర్-19 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్




అఫ్గానిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం అండర్-19 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ వరుస విజయాలతో అదరగొడుతోంది. బుధవారం జరిగిన సెమీఫైనల్ పోరులో అఫ్గానిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ నిర్దేశించిన 311 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 41.1 ఓవర్లలోనే ఛేదించింది.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చారు. ఓపెనర్ ఆరోన్ జార్జ్ (115; 104 బంతుల్లో) సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కాగా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (68; 33 బంతుల్లో) అఫ్గాన్ బౌలర్లపై విరుచుకుపడి ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (62) బాధ్యతాయుతంగా ఆడి అర్ధసెంచరీ పూర్తి చేశాడు. చివర్లో విహాన్ మల్హోత్రా (38 నాటౌట్) విన్నింగ్ షాట్ కొట్టి మ్యాచ్?ను పూర్తి చేశాడు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 310 పరుగులతో భారీ స్కోర్? చేసింది. ఫైజల్ షినోజాదా (110), ఉజైరుల్లా (101 నాటౌట్) అద్భుత శతకాలతో భారత బౌలర్లను ఆడుకున్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 148 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు భారీ స్కోరు అందించారు. ఉస్మాన్ సాదత్ (39), ఖలీద్ అహ్మద్జాయ్ (31) కూడా బాగానే ఆడారు. అఫ్గాన్ చివరి 10 ఓవర్లలో ఏకంగా 111 పరుగులు చేయడం గమనార్హం. భారత బౌలర్లలో కనిష్క్ చౌహాన్, దీపేశ్ దేవేంద్రన్ చెరో రెండు వికెట్లు తీశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గానిస్థాన్‌కు ఓపెనర్లు ఉస్మాన్ సదత్(39), ఖలిద్ అహ్మద్‌జాయ్(31) శుభారంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. ఈ జోడిని దీపేష్ దేవంద్రన్ విడదీసాడు. ఖలిద్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మరో ఓపెనర్ ఉస్మాన్‌తో కలిసి ఫైసల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. హాఫ్ సెంచరీకి చేరువైన ఉస్మాన్‌ను కాన్షిక్ చౌహన్ ఔట్ చేశాడు. దాంతో క్రీజులోకి ఉజైరుల్లా నియాజై రాగా.. ఇద్దరూ కలిసి భారత బౌలర్లను చెడుగుడు ఆడారు.ఈ క్రమంలో 55 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన ఫైసల్.. అనంతరం మరింత దూకుడుగా ఆడి మరో 31 బంతుల వ్యవధిలోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు కాస్త నిదానంగా ఆడిన ఉజైరుల్లా నియాజై 63 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. 148 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని దీపేష్ విడదీసాడు. అద్భుతమైన బంతితో సెంచరీ హీరో ఫైసల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. అజిజుల్లా మియకిల్‌తో కలిసి నియాజై చెలరేగాడు. భారీ సిక్సర్లతో భారత బౌలర్లపై విరుచుకుపడి 85 బంతుల్లో శతకం సాధించాడు. హాఫ్ సెంచరీ నుంచి శతకం పూర్తి చేసుకోవడానికి అతనికి 22 బంతులే పట్టింది. ఈ విధ్వంసంతోనే అఫ్గాన్ 310 పరుగుల భారీ స్కోర్ చేసింది. దీపేష్, కాన్షిక్ చౌహన్ మినహా భారత బౌలర్లంతా విఫలమయ్యారు. పరుగులను కట్టడి చేయకపోగా.. వికెట్లు కూడా తీయలేకపోయారు. భారత్ ఫైనల్ చేరాలంటే 310 పరుగుల ఈ లక్ష్యాన్ని ఛేదించాలి. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న ఈ వికెట్‌పై భారత టాపార్డర్ చెలరేగితే ఇది సాధ్యమవుతుంది.

అండర్-19 ప్రపంచకప్ చరిత్రలో 311 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడం ఇదే అత్యధికం. ఇప్పటివరకు జరిగిన 16 మెగా టోర్నీల్లో భారత్ ఫైనల్‌కు చేరడం ఇది 10వ సారి కావడం విశేషం. ఇప్పటికే ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్, ఇప్పుడు ఆరో ట్రోఫీపై కన్నేసింది. ఫిబ్రవరి 6న జరగనున్న ఈ ప్రపంచ కప్? తుది పోరులో భారత్, ఇంగ్లాండ్ జట్లు తలపడనున్నాయి.

## వార్మప్ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఊచకోత

టీమిండియా విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ దుమ్మురేపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో సౌతాఫ్రికాతో ముంబై వేదికగా జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 20 బంతుల్లోనే 53 రన్స్ చేశాడు.న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చిన ఇషాన్ కిషన్ అదే జోరును కొనసాగించాడు. ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని వామప్ మ్యాచ్‌లో సత్తా చాటాడు. సహచర ఓపెనర్ అభిషేక్ శర్మతో కలిసి ఒకే ఓవర్లో 29 పరుగులు చేశాడు.అన్రిచ్ నోకియా వేసిన ఐదో ఓవర్ తొలి బంతికి అభిషేక్ సిక్స్ కొట్టి రెండో బంతికి సింగిల్ తీసుకున్నాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ వరుసగా 6, 6, 4, 6 బాదాడు. 7 సిక్సులు, 2 ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని రిటైర్డ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో ఇషాన్ కిషన్ టీమిండియా ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడని ఈ మ్యాచ్ ద్వారా టీమ్ మేనేజ్‌మెంట్ హింట్ ఇచ్చింది.

# పాట్ కమిన్స్ ఐపీఎల్ కి దూరమయ్యే చాన్స్!



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ (అభిమానులకు మింగుడుపడని వార్త అందుతోంది. జట్టును ముందుండి నడిపించే కెప్టెన్, ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ పాట్ కమిన్స్ ఈ మెగా టోర్నీకి దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వెన్నునొప్పి సమస్య తలెత్తడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. మార్చి 26 నుంచి ఐపీఎల్ సీజన్-19 ప్రారంభం కానుంది. అయితే, అంతకంటే ముందే హైదరాబాద్ ఫ్రాంచైజీ కెప్టెన్ ఇబ్బందుల్లో పడటం ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం క్రికెట్ ప్రపంచమంతా టీ20 ప్రపంచకప్ 2026 కోసం సిద్ధమవుతోంది. అయితే, వెన్నునొప్పి కారణంగా కమిన్స్ ఇప్పటికే ఈ మెగా ఈవెంట్‌కు దూరమయ్యాడు. ప్రపంచకప్ ముగిసిన వెంటనే ఐపీఎల్ ప్రారంభం కానుండటంతో, అప్పటికి ఆయన కోలుకుంటాడా లేదా అన్నది సందేహంగా మారింది. తను ఐపీఎల్ ఆడటంపై పాట్ కమిన్స్ స్వయంగా క్లారిటీ ఇచ్చారు. "ప్రస్తుతానికి నేను ఏమీ చెప్పలేను. త్వరలో మరోసారి స్కాన్ చేయించుకోవాలి. నా వెన్నెముక ఎంత వేగంగా కోలుకుంటుందనే దానిపైనే ఐపీఎల్‌లో నా భాగస్వామ్యం ఆధారపడి ఉంటుంది. పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే మైదానంలోకి దిగుతాను" అని ఆయన పేర్కొన్నారు. ఆస్ట్రేలియా బోర్డు నిబంధనల ప్రకారం.. సెంట్రల్ కాంట్రాక్ట్ ఉన్న ప్లేయర్లు పూర్తి ఫిట్‌గా ఉంటేనే విదేశీ లీగ్‌లలో ఆడేందుకు అనుమతిస్తారు. మార్చి నెలాఖరు నాటికి కమిన్స్ ఫిట్‌నెస్ సాధించకపోతే, క్రికెట్ ఆస్ట్రేలియా అతన్ని భారత్‌కు పంపే అవకాశం లేదు. ఒకవేళ కమిన్స్ దూరం అయితే, హైదరాబాద్ జట్టు కొత్త కెప్టెన్‌ను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు :**
పాట్ కమిన్స్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షల్ పటేల్, లియామ్ లివింగ్‌స్టోన్, జైదేవ్ ఉనద్కత్, భువనేశ్వర్ కుమార్, కమిందు మెండిస్, బ్రైడన్ కార్సే తదితరులు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999